జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం | 29 | అక్టోబర్ | 2025 ◆ పేజీలు : 9

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- రైతులు వరి కోతలు వాయిదా వేసుకోవాలి.
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి** జిల్లా వ్యాప్తంగా తుపాను ప్రభావంతో రాబోయే రెండు రోజుల్లో విస్తారమైన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పల్లెలు, పట్టణాలు, నదీ పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, తక్కువ ఎత్తు ప్రాంతాల్లో మిగతా 2 లో...





# సింగరేణి జాబ్ మేళాలతో 23,650 మందికి ఉద్యోగాలు

- విజయవంతంగా మెగా జాబ్ మేళా కార్యక్రమాలు
- ప్రభుత్వ చొరవకు యువత హర్షం
- పాల్గొన్న 66,965 మంది నిరుద్యోగ యువత
- ఒక ఉత్సవంగా, ఉత్సాహంగా కొనసాగుతున్న జాబ్ మేళాలు

**కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 28 – ప్రజా జ్యోతి:** ఉద్యోగం... ప్రతీ నిరుద్యోగి స్వప్నం! తగిన విద్యార్హతలు ఉన్నా, హైదరాబాద్ నగరంలో కంపెనీల చుట్టూ తిరిగినా ఉద్యోగం లభిస్తుందన్న హామీ ఉండదు. అలాంటి పరిస్థితుల్లో, పట్టణాలు మరియు గ్రామీణ ప్రాంతాల యువత ముంగిటకే హైదరాబాద్లోని ప్రముఖ కంపెనీలను తీసుకువచ్చి, వారి అర్హతలకు తగిన ఉద్యోగాలను ఎంచుకునే అరుదైన అవకాశాన్ని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కల్పిస్తోంది. నిరుద్యోగుల ముఖాలపై వెలుగులు నింపుతూ, సింగరేణి గత ఆరు నెలలుగా మెగా ఉద్యోగ మేళాల రూపంలో ఒక బృహత్తర యజ్ఞాన్ని నిర్విరామంగా కొనసాగిస్తోంది. దాదాపు 24 వేల మంది యువతకు కొలువులను కల్పించి వారిలో నూతన ఉత్సాహం నింపింది.

- **రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి సింగరేణి చిరు తోడ్పాటు..**

రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగంలో కూడా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న రాష్ట్ర ప్రభుత్వ దృఢ సంకల్పం... మెగా జాబ్ మేళా కార్యక్రమాల నిర్వహణ ద్వారా కార్యరూపం దాల్చి విజయవంతంగా నడుస్తోంది. రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు ఆలోచనలతో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సౌజన్యంతో గత ఆరు నెలల కాలంలో 7 పట్టణాలలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమాలలో 66,965 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా, వీరిలో 23,650 మందికి ఉద్యోగాలు

మిగతా 2 లో...

## జిల్లాలో గిరిజన రైతుల అభివృద్ధికి భారత్ లైవ్లిహుడ్ ఫౌండేషన్ కార్యక్రమాలు

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 28, ప్రజా జ్యోతి** జిల్లాలో పేదరిక నిర్మూలన కార్యక్రమంలో భాగంగా భారత్ రూరల్ లైవ్లిహుడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమగ్ర గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం కలెక్టర్ ఛాంబర్ నందు ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి భారత్ లైవ్లిహుడ్ సంస్థ ప్రతినిధులు, జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎల్ ఎఫ్ ప్రాజెక్టు అమలుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సంస్థ దేశవ్యాప్తంగా పలు రాష్ట్రలలోని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. జిల్లాలోని చర్ల, దుమ్ముగూడెం , కరకగుడెం మండలాలు ప్రాధాన్యతా మండలాలుగా ఎంపిక చేయబడి, గ్రామీణ గిరిజన ప్రజల జీవనోపాధి, ఉపాధి అవకాశాలు, వ్యవసాయాభివృద్ధి దిశగా మిగతా 2 లో...

## వసతి గృహంలో విద్యార్ధిని ఆత్మహత్యాయత్నం

- పాల్వంచలో గురుకుల విద్యార్థిని ప్రయత్నం, విచారణలో పోలీసులు



**పాల్వంచ(రూరల్),అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని నవ భారత్ ప్రాంతంలో ఉన్న తెలంగాణ బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల–కళాశాలలో ఒక విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పదో తరగతి చదువుతున్న ఆ విద్యార్థిని ఏ కారణంతో ఆత్మహత్యాయత్నం చేసిందనే విషయం స్పష్టంగా తెలియరాలేదు. వసతి గృహంలో ఎవరైనా మాటలతో మనస్థాపానికి గురిచేసారా,లేక వేరే ఇతర వ్యక్తిగత కారణాలున్నాయా అన్న దానిపై పోలీసులు,గురుకుల అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. విద్యార్థిని ప్రాణాపాయం నుండి బయటపడిందా లేదా అనే అంశంపై అధికారిక సమాచారం కోసం వేచి చూడాల్సి ఉంది.ఈ ఘటనతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి...)

వర్షపు నీరు చేరే అవకాశం ఉండటంతో అలాంటి ప్రాంతాల్లో నివాసముండే వారు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారులు, వంతెనలు, చెరువులు, వాగులు దాటే సమయంలో జాగ్రత్తగా ఉండాలని, పిల్లలు, వృద్ధులు అవసరమైతే బయటకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండాలని సూచించారు. విద్యుత్ తీగలు తెగిపోయిన చోట్ల, చెట్లు కూలిన ప్రదేశాల్లో ప్రజలు చేరరాదని కలెక్టర్ హెచ్చరించారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో తుపాను ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో విస్తారంగా సాగు చేసిన వరి పంట కోతలకు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో రైతులు రాబోయే రెండు మూడు రోజులపాటు కోతలను వాయిదా వేసుకోవాలని ఆయన తెలిపారు. ఇప్పటికే కోసిన పంటను సురక్షిత ప్రదేశాలకు తరలించి, ఎత్తయిన ప్రదేశాల్లో నిల్వ చేయాలని సూచించారు. కోసిన పంటపై టార్పాలిన్ లేదా ఇతర కవర్ లతో కప్పి వర్షపు నీరు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పంటను నష్టపోకుండా రైతులు ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా ఆర్థిక నష్టాలను నివారించుకోవచ్చని కలెక్టర్ సూచించారు, పంట నిల్వ కేంద్రాల వద్ద నీరు చేరకుండా మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## జిల్లాలో గిరిజన రైతుల అభివృద్ధికి భారత్ లైవ్లిహుడ్ ఫౌండేషన్ కార్యక్రమాలు





(మొదటి పేజీ తరువాయి...)

ఈ సంస్థ కార్యక్రమాలు కొనసాగనున్నాయని కలెక్టర్ తెలిపారు, ఈ సంస్థ యొక్క తాత్కాలిక కార్యాలయం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో ఏర్పాటు చేయబడిందని, అక్కడి నుంచే కార్యకలాపాలు నిర్వహించబడతాయని కలెక్టర్ తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో మూడు మండలాలకు బ్లాక్ అధికారులు, అలాగే 24 సీఆర్పీ నియమించబడతారన్నారు, ఈ సంస్థ కార్యకలాపాలు అన్ని శాఖల సమన్వయంతో సాగుతాయి. ముఖ్యంగా ఐటిడిఏ, డి ఆర్ డి ఏ, అటవీ, వ్యవసాయ, పశుసంవర్ధక, ఉద్యానవన , మత్స్యశాఖలు తదితర కలిసి పని చేస్తూ, సుమారు 75 వేల ఎకరాల విస్తీర్ణంలో సమీకృత వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతుల ఆదాయాన్ని పెంపొందించడమే ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. అదేవిధంగా చిన్న కారు గిరిజన రైతుల అభివృద్ధి కోసం సృజనాత్మక సీడ్ బ్యాంకులు, డెయిరీ ఫార్ములు, పట్టు పరిశ్రమలు , సమీకృత వ్యవసాయ యూనిట్లు స్థాపించడం ద్వారా గ్రామీణ ప్రజల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడమే ఈ సంస్థ ఉద్దేశ్యమని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాజెక్టుకు హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ నుండి ఆర్థిక సహకారం అందజేయబడుతుందని ఆయన వెల్లడించారు. సంబంధిత విభాగాధికారులు , ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, ఏపీఎంలు, మండల వ్యవసాయ, పశుసంవర్ధక, ఉద్యానవన శాఖాధికారులు సమన్వయంతో గిరిజన చిన్న , సన్నకారు రైతుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రైతుల ఆదాయం పెంపు, పేదరిక నిర్మూలన , సుస్థిర జీవనోపాధుల ప్రోత్సాహం ద్వారా జిల్లాలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ వివరించారు, ఈ సమావేశంలో స్థానిక సంస్థల దనపు కలెక్టర్ విద్యా చందన, ఏపీవో జనరల్ డేవిడ్ రాజు ,వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కిషోర్, జిల్లా లేట్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ డిడి వెంకటేశ్వర్లు , భారత్ రూరల్ లైవ్లిహుడ్ ఫౌండేషన్ ప్రతినిధులు, ఇతర సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి జాబ్ మేళాలతో 23,650 మందికి ఉద్యోగాలు









(మొదటి పేజీ తరువాయి...)

లభించడం విశేషం. ఇంత భారీ ఎత్తున జాబ్ మేళాలు నిర్వహించడం, పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించడం బహుశా ఇదే ప్రథమం. ఏడవ తరగతి మొదలు పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్హతలు గల వారితో పాటు, టెక్నికల్, మెడికల్, పారామెడికల్ తదితర అన్ని విద్యార్హతలు గల వారికి ఇక్కడ తమ అర్హతలకు తగిన ఉద్యోగాన్ని ఎంచుకునే అవకాశం దక్కింది. హైదరాబాద్ ప్రాంతం నుండి ఒక్కొక్క జాబ్ మేళా కార్యక్రమంలో 100 నుండి 250 వరకు పలు ప్రైవేటు కంపెనీల యాజమాన్యాలు పాల్గొని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాయి. మైకుల ద్వారా, పోస్టర్ల ద్వారా, కరపత్రాల ద్వారా, వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృత ప్రచారం కల్పించడంతో ఈ జాబ్ మేళా కార్యక్రమాలు మారు మూల గ్రామాలు, పట్టణాల్లో ఉన్న యువతను విశేషంగా ఆకర్షించాయి. యువతీ యువకులు వేలాదిగా తరలి రావడంతో పట్టణ ప్రాంతాలు ఒక ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సౌజన్యంతో ఇక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారని జాబ్ మేళాలో పాల్గొన్న నిరుద్యోగ యువత, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రశంసలు కురిపించారు.

- **మంత్రులు, ప్రజాప్రతి నిధుల చొరవతో భారీగా విజయవంతం.**

ఈ జాబ్ మేళా కార్యక్రమాలను సంబంధిత ఏరియాల మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. దీంతో ఈ కార్యక్రమాల నిర్వహణ గురించి ప్రతీ గ్రామంలో విస్తృత ప్రచారం జరిగింది. వారు విస్తృతంగా నిర్వహించిన ప్రచారం వల్ల పెద్ద సంఖ్యలో యువత ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ జాబ్ మేళా కార్యక్రమాలను ఏప్రిల్ 21వ తేదీన మధిర నుంచి ప్రారంభించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు సారథ్యంలో నిర్వహించిన ఈ జాబ్ మేళాలో 5,000 మంది పాల్గొనగా 2,300 మందికి ఉద్యోగాలు లభించాయి. అదే నెల 27వ తేదీన భూపాలపల్లిలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సారథ్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో 3,500 మంది పాల్గొనగా 2,000 మందికి ఉద్యోగాలు లభించాయి. మే 18వ తేదీన గోదావరిఖనిలో నిర్వహించిన జాబ్ మేళాలో 5,100 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా 3,029 మందికి ఉద్యోగాలు లభించాయి. స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాలరావు, సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్. బలరామ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మే 24వ తేదీన వైరా పట్టణంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నేతృత్వంలో భారీగా నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో 12,000 మందికి పైగా పాల్గొనగా 4,041 మందికి ఉద్యోగాలు లభించాయి. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, తదితరులు పాల్గొన్నారు. కాగా అక్టోబర్ 25వ తేదీన రాష్ట్ర ఇరిగేషన్ శాఖా మాత్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో హుజూర్ నగర్ లో నిర్వహించిన అతి పెద్ద జాబ్ మేళా కార్యక్రమంలో 20,500 మంది యువత పాల్గొన్నారు. వీరిలో 4,574 మందికి ఉద్యోగాలు లభించాయి. అలాగే ఈనెల 26 వ తేదీ ఆదివారం ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో మొత్తం 14,318 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా వీరిలో 4,611 మందికి ఉద్యోగాలు లభించాయి. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అదే రోజు బెల్లంపల్లిలో జరిగిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 6,547 మందికి పైగా నిరుద్యోగ యువత ఈ కార్యక్రమానికి తరలివచ్చారు కాగా 3,095 మందికి ఇక్కడ ఉద్యోగాలు లభించాయి.

- **సింగరేణి ఏర్పాట్లపై సర్వత్రా హర్షం**...

సింగరేణి సంస్థ తన సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా ఈ భారీ మెగా జాబ్ మేళా కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందించింది. స్టాల్స్ ఏర్పాటు, ప్రచారం, భోజనం, హైదరాబాద్ నుంచి విచ్చేసిన ప్రైవేటు కంపెనీల ప్రతినిధులకు సౌకర్యాలు, మంచినీటి వసతి, సింగరేణి అధికారులు ,ఉద్యోగులు, సింగరేణి సెక్యూరిటీ, రెస్క్యూ విభాగం వారి సేవలను ప్రజా ప్రతినిధులు, హాజరైన నిరుద్యోగ యువత ప్రత్యేకించి కొనియాడారు. సింగరేణి సంస్థ భవిష్యత్తులో కూడా సింగరేణి ప్రాంతాలు, పరిసర ప్రాంతాల్లో నిర్వహించే సామాజిక బాధ్యత కార్యక్రమాలకు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తుందని సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్. బలరామ్ తెలిపారు. ప్రత్యేకంగా ఉద్యోగ మేళాలకు సంస్థ సంపూర్ణ సహకారం అందించనుందని, ఈ ద్వారా స్థానిక యువతకు, రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి సింగరేణి తనవంతు సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. త్వరలోనే కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు, ఆసిఫాబాద్ తదితర ప్రాంతాల్లో మెగా ఉద్యోగ మేళాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు.





# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం






**భద్రాచలం టౌన్, అక్టోబర్ 28(, ప్రజాజ్యోతి ):** రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం (26439) ఆధ్వర్యంలో, 141 బి ఎన్ సి ఆర్ పి యఫ్ సహకారంతో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ భాగస్వామ్యంతో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం విజయవంతంగా నిర్వహించారు.ఈ శిబిరంలో భద్రాచలం డివిజన్ మొత్తం నుండి వచ్చిన సుమారు 300 మందికి పైగా పురుషులు, మహిళలు పాల్గొని స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమం లో భాగంగా ఉదయం 141 బి ఎన్ సి ఆర్ పి యఫ్ క్యాంప్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు క్యాన్సర్ అవగాహన వాక్ థాన్ నిర్వహించారు. ఈ వాక్ థాన్ లో సుమారు 300 మంది రోటేరియన్లు,సి ఆర్ పి యఫ్ సిబ్బంది, హాస్పిటల్ టీమ్ సభ్యులు చురుకుగా పాల్గొన్నారు.శిబిరంలో నిపుణులైన వైద్యుల సమక్షంలోక్యాన్సర్ ప్రభావాన్ని తెలిగ్గా అంచనా వేసే ఆరోగ్య పరీక్షలు,మహిళలకు పి ఏ పి స్మియర్ పరీక్ష,క్లినికల్ బ్రెస్ట్ ఎగ్జామినేషన్, మామోగ్రఫీ,అల్ట్రాసౌండ్ మెడా,. ఉదరం, మూత్రపిండాల అల్ట్రాసౌండ్, డిజిటల్ ఎక్స్–రే ఛాతీ,మధుమేహ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో ,సి ఆర్ పి యఫ్ కమాండెంట్ రితేష్ ఠాకూర్ , 141 సి ఆర్ పి యఫ్ సెకండ్ ఇన్ కమాండెంట్ శ్రీమతి ప్రీతమ్ ఎంతో మద్దతు అందించినందుకు రోటరీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రెసిడెంట్ రోటరీన్ వి. వరలక్ష్మి,సెక్రటరీ: రోటరీన్ పి. బాల శ్రీ కృష్ణ మహేంద్ర,కోశాధికారి రోటరీన్ పి. హరి ప్రసన్న కుమార్,అసిస్టెంట్ గవర్నర్: రొటేరియన్ పి. శ్రీ మహా లక్ష్మి, ప్రెసిడెంట్ ఎలెక్ట్: రోటరీన్ షేక్ అజీమ్, ప్రోగ్రాం చైర్మన్ లు రోటరీన్ డా. ఎం. రామకృష్ణ రోటరీన్ డా. శ్రీ కాంతి సూరపనేని కార్యక్రమంలో చురుకుగా పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సభ్యులు మాట్లాడుతు ఈ కార్యక్రమం ద్వారా ప్రజలలో క్యాన్సర్ పై అవగాహన పెరిగే విధంగా, ప్రాథమిక స్థాయిలో పరీక్షలు అందించగలిగినందుకు గర్వంగా ఉంది అన్నారు.

# అమరవీరులకు గ్రామలలో సంతాప సభలు జరపండి



**కొత్తగూడెం,అక్టోబర్ 28(ప్రజాజ్యోతి ):** భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం ఎంతోమంది అమరవీరులు తమ అమూల్యమైన ప్రాణాలని రక్త దర్పణం చేశారని వారిని స్మరిస్తూ నవంబర్ 1 నుండి 9 వరకు సంతాపల సభలు గ్రామ గ్రామాన జరపాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరావు తెలిపారు.కొత్తగూడెం కార్యాలయంలో మంగళవారం జిల్లా కరపత్రాలు ఆవిష్కరణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విప్ల ఉద్యమంలో పేద బడుగు బలహీన వర్గాల కోసం ఎంతోమంది తమ ఉన్నతమైన చదువులని కుటుంబాలని ఉద్యోగాలను వదిలిపెట్టి ఈ విప్లవోద్యమంలో ప్రజల కోసం పనిచేశారని ఆ క్రమంలోనే గోదావరి పరిహాహక ప్రాంతంలో 11 లక్షల 50 వేల ఎకరాల భూమిని ప్రజలకు పంచి పెట్టారని పట్టాలి ఇప్పిచ్చారని, పదివేల మంది అమరవీరులు ఈ విప్లవోద్యమంలో అసువులు బాసారని అన్నారు. నేడు నూతన అటవీ సంరక్షణ నియమాలతో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదివాసులను అడవుల నుండి గెంటి వేయడం కోసం పోలీసు బలగాలను సైన్యాలను దింపి ఆదివాసులపై దాడులు చేపిస్తుందని ఈ ఆదివాసీలపై మారణ హనన్ని ఆపివేయాలని అన్నారు. శాంతియుతంగా పేద ప్రజల కోసం పనిచేస్తున్న ఈ దేశ పౌరులుగా ఉన్న మావోయిస్టు పార్టీతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని, అమరులను స్మరిస్తూ స్తూపాల దగ్గర జెండాలు ఎగరేసి సంతాప దినాలు పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కల్తి వెంకటేశ్వర్లు, నాయకులు మనోజ్, సాగర్, జీవన్, వరుణ్, రాజేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి శ్రీ పొంగులేటి పుట్టినరోజు వేడుకలు



**కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 28 – ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర సమాచార,రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్,అధ్యక్షతన,ఫిట్ కార్యదర్శుల ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి లోని జే.వి.ఆర్,ఓ.సి.పి, కిష్టారం,ఓ.సి.పి,వి.కే ఓ.సి.పి. యం, పీ.వీ.కే, 5B షాఫ్ట్ లో, స్టోర్స్, ఏరియా వర్క్ షాప్, సివిల్ డిపార్ట్మెంట్,ఎస్ & పి.సి, జి.ఎం ఆఫీస్, మైన్స్ రిస్క్యూ స్టేషన్ ఆఫీస్ నందు స్వీట్స్ పంచి, కేక్ కట్ చేయడం జరిగింది, మొక్కలు నాటడం, అలాగే గుడిలో అర్చన కార్యక్రమా లు భారీ ఎత్తున నిర్వహించడం జరిగింది, అనంతరం హెడ్ ఆఫీస్ ఏరియాలో జ్యోతి అనాధ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, రామవరం నందు కేక్ కటింగ్, మొక్కలు నాటడం , 3 ఇంక్లైన్ నందు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, రజాక్ మాట్లాడుతూ... పొంగులేటి సీనన్న కార్మికుల పక్షపాతి, కార్మికులకు, ప్రజలకు ఏ ఇబ్బంది అయినా నేనున్నానంటూ వారికి ఆదరభిమానాలు చూపిస్తూ కష్టసుఖాల్లో ఒక పెద్దన్న పాత్ర పోషిస్తూ అందరికీ ఆదర్శప్రాయంగా ఉంటూ వారి కుటుంబంలో రారాజుగా వెలుగొందాలని వారికి అష్టైశ్వర్యాలు, ఆరోగ్యంతో నిండా నూరేళ్లు జీవించాలని రానున్న రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని, వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ బుటిక రాజేశ్వరరావు, చీఫ్ ఆర్గనైజ్ సెక్రెటరీ ఎస్కే గౌస్, ఫిట్ కార్యదర్శిలు, గోపు కుమార్ స్వామి, చిలక రాజయ్య, ఎం.డి సత్తార్ పాష, ఈ మోహన్ రెడ్డి, ఎన్ రామారావు, జి బాలాజీ, పోగుల నాగేశ్వరావు,డి.శంకర్ బాబు,కే.నట్రాజ్, మల్లికార్జున్, సిహెచ్ సాగర్, బ్రాంచ్ నాయకులు సకినాల సమ్మయ్య, తీగల క్రాంతి కుమార్, కాసర్ల సమ్మయ్య, సీతారామ రాజు,విప్లవ రెడ్డి,పోశం శ్రీనివాస్, మల్లారపు కొమురయ్య,మెంగని అశోక్, ఐమన్స్, జల్లి కిరణ్, భాను కమల్, కే కుమార్, సాంబశివరావు, రాధాకృష్ణ, బి.వెంకటస్వామి, నాయకులు శంకర్, దుర్గా సింగ్, హనుక్ రాజ్, త్రిపాటి, నాగమోహన్, వెజ్జల శ్రీనివాస్,జె. రాజేశ్వరావు,బల్బుల కృష్ణ,కొలుగురి శ్రీనివాస్, కే.వెంకటస్వామి, నాగేందర్, విజయ్, లెనిన్ బాబు, శ్రీధర్, సంపత్, సురేష్, వినయ్, రామాచారి సాయి సందీప్, నరేష్, ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ నాయకులు, బ్రాంచ్ నాయకులు,ఆర్గనైజింగ్ సెక్రటరీలు, ఆల్ కమిటీ మెంబర్స్, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కోల్ ఇండియా లిమిటెడ్, ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ

- ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు..





**కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 28 – ప్రజాజ్యోతి:** ఈ వార్షిక సంవత్సరం కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొత్తగూడెం ఏరియాలో నిర్వహించుటకు నిర్ణయించడమైనది అందులో భాగంగా మంగళవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ కాలనీలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ నందు కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొరకు ప్లే గ్రౌండ్ ను ఎస్ఓటు జిఎం జి.వి కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు , కార్పొరేట్ అధికారులతో కలసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఓటు జిఎం మాట్లాడుతూ... కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణకు ప్లే గ్రౌండ్ లెవలింగ్, కబడ్డీ కోర్ట్స్, స్టేజ్ ప్రిపరేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిఎం గారి ఆధ్వర్యంలో మన కొత్తగూడెం ఏరియా నందు నిర్వహిస్తున్న కబడ్డీ టోర్నమెంట్ వచ్చే నెల 28,29,30 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని అందుకు కావలసిన పనులను ఏమాత్రం నిర్లక్ష్యము, జాప్యం లేకుండా ప్రత్యేక చొరవతో, కంపెనీ లెవెల్ లో జరుగుతున్న ఈ కబడ్డీ పోటీలను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించి మరల మన కొత్తగూడెం ఏరియాలో కోల్ ఇండియా లెవెల్ క్రీడా పోటీలను నిర్వహించుటకు అనుమతులు పొందేలా ఈ క్రీడలను నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే కూల్ ఇండియా లెవెల్ కబడ్డీ నిర్వహణకు అవసరమైన వసతులను (గ్రౌండ్ ప్రిపరేషన్ వర్క్స్, క్రీడలను ఆడుటకు వచ్చిన క్రీడాకారులకు వసతి గృహము, భోజన వసతి మరియు కబడ్డీ కోర్ట్ ప్రిపరేషన్, సాయంత్రం సమయాలలో కూడా నిర్వహించుటకు ఫ్లడ్ లైట్ సదుపాయాము మరియు ఇతర కబడ్డీ నిర్వహణకు కావలసిన పనులను గూర్చి సంబంధిత అధికారులచే గ్రౌండ్ నందు పర్యటించి ఎటువంటి లోటు పాటలు జరగకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఎస్ఓటు జిఎంతో పాటు ఏజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు డివైపిఎంలు జి హరీష్, సునీల్ అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ అండ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంసీ పాస్నైట్ ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

- జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ
- బాణాసంచా కాల్చి జన్మదినాన్ని పండుగల జరుపుకున్న కార్యకర్తలు






**చంద్రుగొండ అక్టోబర్ 28 ప్రజా జ్యోతి** రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు అశ్వరావుపేట నియోజకవర్గం వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మంగళవారం చంద్రుగొండలో గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి సురేష్, సారేపల్లి శేఖర్, ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని భారీ కేకును కట్ చేసి మంత్రి పొంగులేటి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు, బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పేదల కష్టాలను కల్లారా చూసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేద ప్రజలకు ఆ కష్టాలు దూరం చేయాలనే ఉద్దేశంతో చంద్రుగొండ మండలం పై ప్రత్యేక దృష్టి సారించి నిరు పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించారని. అలాగే పనులను వేగవంతం చేయించి స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని ఈ ప్రాంతానికి తీసుకువచ్చి గృహప్రవేశాలు చేయించారని. ఈ మండలాన్ని రాష్ట్రవ్యాప్తంగా తెలిసే విధంగా చేసిన మహానీయుడు పొంగులేటి శీనన్న అన్నారు. అలాగే మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని సీతాయిగూడెం మండల ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులందరికీ నోట్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ అభివృద్ధికి రూ. లక్ష విరాళం



**భద్రాచలం టౌన్, అక్టోబర్ 28(ప్రజాజ్యోతి ):** భద్రాచలం పట్టణంలోని గోల్డ్ స్మిత్ కాలనీలో గల శ్రీ గోవింద సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో అర్చకుని నివాస గృహం కొరకు ఆలయ కమిటీ సభ్యులు నిర్మాణం తలపెట్టగా... కమిటీ సభ్యుడు అనుగోజు నరసింహ చారి ముందుకు వచ్చి రూ. లక్ష విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నరసింహ చారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు అనుగోజు నాగభూషణ చారి, హరినాథ్,బొడ్డోజ శ్రీను, బండారు రమణయ్య, ఆకుల రామారావు, సప్పిడి సత్యనారాయణ,కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అను గోజు మధు, ప్రధాన కార్యదర్శి అప్పారి రాము, ఇల్లా సత్యనారాయణ, కడార్ల రాము,ఇల్లా దుర్గారావు, అరటి కట్ల రాము,వేల్పకొండ సత్తిబాబు,నరసింహ చారి కుమారులు అను గోజు వినోద్ కుమార్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదం నివారణకు సూచనలు తెలిపిన డి యఫ్ ఓ




**భద్రాచలం టౌన్, అక్టోబర్ 28(ప్రజాజ్యోతి )** అగ్ని ప్రమాదాలు నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో వాటి గురించి రాధా హాస్పిటల్స్ సిబ్బందికి భద్రాచలం డివిజన్ ఫైర్ ఆఫీసర్ డి శ్రీనివాస్ శిక్షణనిర్వహించారు..స్థానిక రాధా హాస్పటల్ నందు మంగళవారం అగ్ని ప్రమాదాలు నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో వాటి గురించ ప్రమాదం జరిగినప్పుడు ఫైర్ సిలిండర్ ని ఎలా వినియోగించాలి తర్వాత పేషెంట్లను బిల్డింగ్ లోపల నుండి బయటికి సురక్షితంగా ఎలా తీసుకురావాలో, అగ్ని ప్రమాదం ఎలా నివారించాలో వివరించి ప్రయోగాత్మకంగా చేసి చూపించారు.ఈ కార్యక్రమంలో హాస్పటల్ సీఈవో డాక్టర్ కే అలీనా శాంతి, ఎండి ఎస్ రాజేష్ , కే అబ్రహం, డాక్టర్ ఎం సాయి మోహన్ యాదవ్ ఇంకా సిబ్బంది కూడా పాల్గొనారు.

## ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు



**బూర్గంపహాడ్,అక్టోబర్ 28, (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం బూర్గంపహాడ్, మోరంపల్లి బంజరలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కాంగ్రెస్ శ్రేణులు ఒకరికొకరు తినిపించుకున్నారు.అనంతరం బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు. పేద ప్రజల ఆశాజ్యోతి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడంతో, కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది.ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ జడ్పిటిసి బట్టా విజయ్ గాంధీ,మాజీ ఎంపీపీ రోసిరెడ్డి, టీపీసీసీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ భజన సతీష్,మాజీ ఉప సర్పంచ్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి,యూత్ నాయకులు భజన ప్రసాద్,యడమకంటి సుధాకర్ రెడ్డి,హరీష్ యాదవ్,మందా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం చేరుకున్న సామాజిక చైతన్య రథయాత్ర

- 15% ఉన్న వారికి రాజ్యాధికారమా...
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు టిఆర్ఎల్డి పూర్తి సహకారం అందిస్తుంది
- సింగరేణి సంస్థ కార్మికులకు షేర్ ఇవ్వాలి
- సింగరేణి అవినీతిపై సిబిఐ విచారణ జరగపాలి
- కాంగ్రెస్ మంత్రులు కమిషన్ల కోసం పంచాయతీ
- టిఆర్ఎల్డి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ కపిల వాయి దిలీప్ కుమార్
- ఆర్ఎల్డి జిల్లా అధ్యక్షులు కట్ట సతీష్ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్





**కొత్తగూడెం,అక్టోబర్ 28(ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ చేపట్టిన సామాజిక చైతన్య రథయాత్ర మహబూబ్ నగర్ జిల్లా నుంచి నల్లగొండ సూర్యపేట మీదుగా అశ్వరావుపేట సత్తుపల్లి మీదుగా కొత్తగూడెం మంగళవారం చేరుకుంది. జిల్లా అధ్యక్షులు కట్ట సతీష్, బీసీ నేతలు రథయాత్రకు ఘన స్వాగతం పలికారు. కొత్తగూడెం సూపర్ బజార్ సెంటర్ లో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కపిల వాయి దిలీప్ కుమార్ మాట్లాడు తూ.. ఎస్సీ ఎస్టీ బీసీలు 85శాతం ఉన్న కూడా 15శాతం ఉన్న వారు రాజ్యాధికారం లో ఉన్నారు.అని తెలంగాణ వస్తే ఎస్సీ ఎస్టీ బీసీల పరిస్థితులు మారుతాయి అని సామాజిక తెలంగాణ కోసం ఎంతోమంది అమరుల బలిదానాలతో తెలంగాణ సాధించాం.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు టిఆర్ఎల్డి పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.కెసిఆర్ కుటుంబ పాలన ధృతరాష్ట్ర పాలనాన్ని తీవ్రంగా విమర్శించారు.కెసిఆర్ కూతురు కవిత అవినీతి జరిగిందని స్వయంగా ఒప్పుకుందన్నారు.మంత్రి కొండా సురేఖ కమిషన్లతోనే పనులు అవుతున్నాయని స్పష్టంగా చెప్పారని,ఈ సర్కారు మూడు నాలుగు నెలల్లో కూలిపోతుందన్నారు. ఉమ్మడి జిల్లాలో 55% అడవులు ఉన్నాయి. ఓపెన్ కాస్ట్ మైనింగ్ ద్వారా అడవు లు సర్వనాశనమయ్యాయి.కొత్తగూడెం, ఇల్లెందు, సత్తుపల్లి ,మణుగూరు ప్రాంతాల్లో ..సింగరేణిలో పతాక స్థాయిలో అవినీతి కుంభకోణాలు జరుగుతున్నాయి. సిబిఐతో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు.యూత్ ఎంపవర్మెంట్ కోసం 12 జాబు మేళాలు నిర్వహించామన్నారు. రెండుసార్లు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా తనను ఎన్నుకున్నారు..సామాజిక చైతన్యం యువతకు ఉద్యోగాలు ఇప్పించడం ఆర్ఎల్డీ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలల్లోని మహిళలకు 2500 పథకం రాలేదని, విద్యార్థులకు స్కూటీలు రావట్లేదు, తులం బంగారం, రైతులకు ఏరువులు సకాలంలో సప్లై చేయటం లేదు అని అన్నారు.స్థానిక పరిశ్రమల్లో 95 శాతం స్థానికులకే రిజర్వేషన్లు ఇవ్వాలి.బీసీ సంఘాలు జేఏసీగా ఏర్పాటు కావాలి.జేఏసీ ఏర్పాటు అయితే టిఆర్ఎల్డి యునైటెడ్ ఫ్రంట్ గా ఏర్పడుతుంది. సింగరేణి సంస్థ కార్మికులకు షేర్ ఇవ్వాలన్నారు." లక్ష్యం" యూట్యూబ్ ఛానల్ సబ్స్క్రైబ్ చేసుకుంటే జాబ్ మేళా వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. కళా బృందం ప్రదర్శన ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కట్ట సతీష్, యాదాద్రి,భువనగిరి అధ్యక్షులు బీరప్ప, మడకం ప్రసాద్ దొర, నూనె భాస్కర్ రావు, రిషబ్ జైన్, నరసింహారావు, సుధాకర్, మీనాక్షి వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్
- 30 న జరిగే బంద్ విజయవంతం చేయండి



**భద్రాచలం టౌన్, అక్టోబర్ 28( ప్రజాజ్యోతి):** పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల పైచిలుక స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ డిమాండ్ చేశారు.భద్రాచలం స్థానిక. టిటిసి కాలేజ్ నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో మంది పేద విద్యార్థులు, నేడు స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ పై ఆధారపడి విద్యని అభ్యసిస్తున్నటువంటి పరిస్థితి ఉంది, గత నాలుగు సంవత్సరాలుగా స్కాలర్షిప్ ఫీజ్, రియంబర్స్మెంట్ లేకపోవడంతో విద్యార్థులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు అన్నారు.ప్రజా పాలన అనే నినాదం తో అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంపై విద్యార్థులపై నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుంది, పేద విద్యార్థులను విద్య నుండి దూరం చేస్తు ప్రభుత్వ విద్యారంగాన్ని విస్మరిస్తుందని . ప్రభుత్వం విద్య,మీద విద్యా ప్రమాణాల మీద ప్రజల్లో అనుమానాలు, నిరాశ వ్యక్తం చేస్తున్నారనీ. ప్రభుత్వ హాస్టల్లో కనీస మౌలిక సదుపాయాలు లేని పరిస్థితి, గురుకులాల్లో సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్, వేధింపులకు , విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం, , కాంగ్రెస్ ప్రభుత్వనీకె చెందుతుందని కాలేజీల్లో విద్యార్థులకు విద్యార్థి తల్లిదండ్రులకు ప్రభుత్వ విద్య విధానం మీద నమ్మకం లేని పరిస్థితి ఏర్పడిందనీ. ఇలాంటి పరిస్థితుల్లో పేద గిరిజన విద్యార్థులకు ప్రభుత్వ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ఆసరాగా చేసుకుని నేడు విద్యని అభ్యసిస్తున్న పరిస్థితుల్లో నాలుగు సంవత్సరాలుగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ లేకపోవడంతో విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులకుగురవుతున్నారని అన్నారు. ఎస్ఎఫ్ఐ చేసే పోరాటాలకు రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత వహించాలని కొప్పుల రవీందర్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జస్వంత్, విగ్నేష్, ప్రభాకర్, ప్రియా, సంధ్య,రమ్య,పద్మ తదితరులు పాల్గొన్నారు..

## వికలాంగుడి మానసికంగా వేధిస్తూ వ్యాపారాన్ని ఇబ్బంది పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పంచాయతీ ఈవో కి వినతి

**భద్రాచలం టౌన్, అక్టోబర్ 28(ప్రజాజ్యోతి ):** భద్రాచలం పట్టణంలోని కాలేజీ గ్రౌండ్ ఎదురుగా ఉన్న పూల వ్యాపారం చేస్తూ జీవిస్తున్న వికలాంగుడైన గోరంట్ల సూర్యనారాయణ ను అకారణంగా అమానుషంగా వేధిస్తూ ఇబ్బంది పెడుతూ గ్రామపంచాయతీ వారి సూచనలు పాటించకుండా అక్రమంగా అన్యాయంగా అదనంగా షాపులు నిర్వహించుకుంటు అడిగిన వారిని ఇబ్బంది కలుగజేస్తూన్న వారిపై గ్రామపంచాయతీ ద్వారా చర్యలు తీసుకోవాలని భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో కి భద్రాద్రి ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ సొసైటీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భద్రాద్రి ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ సొసైటీ సెక్రెటరీ అన్నం సత్తిబాబు, అధ్యక్షులు ఊటుకూరి సాయిరాం, ఆటో యూనియన్ జేఏసీ అధ్యక్షులు మరమం శంకర్, మాజీ ఎమ్మార్పీఎస్ నాయకులు, సామాజిక ఉద్యమకారులు అలవల రాజా పెరియార్, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత, పూల వర్తక సంఘం అధ్యక్షులు కరెడ్ల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ. వికలాంగుడనే కనికరం లేకుండా కావాలనే కాలేజీ గ్రౌండ్ ముందు గ్రామపంచాయతీ అధికారుల సూచనలు ధిక్కరిస్తూ అదనంగా షాపులను ఏర్పాటు చేసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకొని న్యాయం చేయాలని గ్రామపంచాయతీ ఈవోని కోరారు. వికలాంగులకు ఉన్న హక్కులను సక్రమంగా అమలు చేయాలని, వికలాంగుల ఉపాధి అవకాశాలను ఆటంక పరచకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి ఫిజికల్ హ్యాండీక్యాప్డ్ సొసైటీ నాయకులు ఉజ్జగిరి చైతన్య, నంబూరి లక్ష్మీనారాయణ, పిలక రెడ్డి, పూల వర్తక సంఘం నాయకులు శేఖర్, ప్రభు, కామేశ్వరరావు, రంగారావు, ఖలీల్, రమాదేవి, నాగేశ్వరరావు, రంజిత్ కుమార్,సత్యనారాయణ, ఉమామహేశ్వరి, కస్తూరి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి, డ్రగ్స్ విక్రయిస్తే కఠినచర్యలు

- చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదు... యాయాతి రాజు ఎస్ ఐ అశ్వారావుపేట
- "చైతన్యం " డ్రగ్స్ పై యుద్ధంలో భాగంగా పాన్ షాప్ ల్లో తనిఖీలు



**అశ్వారావుపేట, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి :** గంజాయి, డ్రగ్స్ విక్రయిస్తే కఠినచర్యలు తీసుకుంటామని చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదని అశ్వారావుపేట ఎస్ ఐ యాయాతి రాజు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు "చైతన్యం" డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు పాన్ షాపుల్లో పోలీసులు అకస్మిక తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ ఐ యాయాతి రాజు మాట్లాడుతూ గంజాయి డ్రగ్స్ అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపుతామని ప్రజలకు పోలీసులు ఉన్నారనే ధైర్యాన్ని పెంచుతామన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడవద్దని నిరంతరం తనిఖీలు కొనసాగుతాయన్నారు. గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, సేవించిన చట్టరీత్యా నేరమని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే నేరుగా పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

## పాన్ షాపులలో టూటౌన్ పోలీసుల తనిఖీలు




**కొత్తగూడెం, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి ):** చైతన్యం, డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రామవరంలోని పాన్ షాపులలో టూటౌన్ ఎస్సెలు కిషోర్, మనిషా వారి సిబ్బందితో తనిఖీ నిర్వహించారు. ఎవరు నిషేధిత గంజాయిని అమ్మడం, సేవించడం చేయకూడదని హెచ్చరించరు.

## అనుమతి తప్పనిసరి...

- ఏ విధమైన ఫ్లెక్సీలు, గోడ పత్రికలు జండాల ఏర్పాటు చేయాలన్న మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలి... మున్సిపల్ కమిషనర్ నాగరాజు



**అశ్వారావుపేట, అక్టోబర్ 28,ప్రజాజ్యోతి :** మున్సిపాలిటీ పరిధిలోని పలు పార్టీలు, వివిధ కుల సంఘాలు ఏర్పాటు చేసేటటువంటి ఫ్లెక్సీలు, గోడ పత్రికలు, జండాలపై తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజు అన్నారు. మంగళవారం పత్రికలకు విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘం అనుమతి లేకుండా వివిధ పార్టీలు, పలు కుల సంఘాల జెండాలు ఫ్లెక్సీలు గోడపత్రికలను ఏర్పాటు చేయవద్దని, అనుమతులు తీసుకొని ఏర్పాటు చేయాలన్నారు. నిబంధనలు పాటించకుండా జెండాలుకట్టడం, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వంటి చర్యలకు పాల్పడితే మున్సిపల్ యాక్ట్ 2019 ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

## ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి కేక్ కటింగ్
- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి ఆధ్వర్యంలో 9 గ్రామాల్లో అన్నదాన కార్యక్రమం



**కొత్తగూడెం,అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):** లక్ష్మీదేవిపల్లి మండలంలోని 31 పంచాయతీల్లో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ప్రతి పల్లెల్లో వీధులన్నీ శీనన్న కటౌట్లు, ఫ్లెక్సీలతో నిండిపోయాయి. ప్రతి గ్రామంలో శీనన్న పుట్టిన రోజు వేడుకల కోలాహలమే కనిపించింది. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి ఆదేశాలతో కేక్ కటింగ్ లు, అన్నదాన కార్యక్రమాలతో ఆయన అభిమానులు, కాంగ్రెస్ నేతలంతా సమాజ, సామాజిక కార్యక్రమాల్లోనే నిమగ్నమయ్యారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి మండలంలోని లక్ష్మీపురం, ప్రశాంత్ నగర్, చాతకొండ, హేమచంద్రాపురం, సీతారాంపురం, వేపలగడ్డ, పంచాయతీల్లో స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదబాబు, సొసైటీ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, పూణెం శ్రీనివాస్, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎండి గౌస్ పాషా, అంతడుపులకృష్ణ, అప్సర్ ఖాన్, బలరాం నాయక్, సూరిబాబు, మాజీ సర్పంచులు బండ వెంకటేశ్వర్లు, సేవ, లాలు, తాటి పద్మ, భూక్య పద్మ, బాదావత్ అనూష, పూణెం సంధ్య, చింత సుజాత, గాంధీ, భరత్, నందు, బోయిన్పల్లి రాము, ఉబ్బని రాజు, కొంపల్లి వీరయ్య, సమ్మయ్య, మతిన్ పాల్గొన్నారు.

## ఊరు...వాడ సంబురాలు ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు





**అశ్వారావుపేట, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి :** నియోజకవర్గ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రరెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంబరంగా జరుపుకున్నారు. నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పళ్ళు,పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ మంత్రి పొంగులేటి ఎప్పుడు సుఖసంతోషాలతో ఉండాలని, పేదప్రజల అభివృద్ధి కోసం, వారి సంక్షేమమే ధ్యేయంగా, నిరంతరం పనిచేసే ప్రజాసేవకుడని, ప్రజల కష్టసుఖాలలో తోడుగా ఉంటూ శ్రీనన్నగా వారి హృదయాలలో నిలిచారన్నారు. ప్రజల ఆశీస్సులతో రాజకీయాలలో ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ, సీనియర్ నాయకులు తుమ్మ రాంబాబు, జూపల్లి ప్రమోద్, కేదార్నాథ్, దండాబత్తుల నరేష్, వేముల భారతి, పసుపులేటి రామస్వామి నాయుడు, నండ్రు రమేష్, మోహన్ రావు, మిండా హరిబాబు, అల్లాడి వెంకట రామారావు,కర్నాటి శ్రీనివాసరావు, వేముల ప్రతాప్, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా మండల సమాఖ్య ఆధ్వర్యంలో యంత్రాలు లీజు కార్యక్రమం

**ఆళ్ళపల్లి. అక్టోబర్28. ప్రజాజ్యోతి** ఆళ్ళపల్లి మండల మహాత్మా మండల సమాఖ్య ఆధ్వర్యంలో మొక్కజొన్న మరియు వరి కోత మిషన్ ఈ సీజన్ కు లీజుకు ఇవ్వడం కోసం ఆసక్తి కలిగిన సభ్యులు ఈ యొక్క లీజు కార్యక్రమం 01/11/2025 శనివారం నాడు మండల సమాఖ్య ఆఫీసు నందు ఏర్పాటు చేయడం జరిగినది కావున ఆసక్తి కలిగిన సభ్యులు ఆరోజు ఉదయం 10 గంటలకు హాజరు కాగలరని ఓ ప్రకటనలో తెలిపారు.

## పాండురంగాపురంలో ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు



**పాల్వంచ(రూరల్), అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి ):** పాల్వంచ మండలంలోని పాండురంగాపురం గ్రామపంచాయతీలో రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ మరియు సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ నాయకులు సోమ వెంకటరెడ్డి, ఆడపు దయాకర్,ఇష్టమైన రాజశేఖర్,సుబ్బారెడ్డి,నాగిరెడ్డి, కాంతారావు,వెంకటయ్య,మార్గం అంకయ్య, ద్వారపల్లి నాగేశ్వరరావు, ఇట్టబోయిన రాము,ఎర్రగడ్డ ప్రభాకర్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో మహిళలు,యువకులు, పెద్దమనుషులు అధిక సంఖ్యలో పాల్గొని కేక్ కటింగ్ చేసి మంత్రి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలు ఈ వేడుకను ఉత్సాహంగా జరుపుకుని ఆయన దీర్ఘ ప్రజాసేవ కొనసాగాలని ఆకాంక్షించారు.

## కొత్త సూరారంలో ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు.

- మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో కార్యక్రమం.



**పాల్వంచ(రూరల్ )అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి ):** పాల్వంచ మండలంలోని కొత్త సూరారం గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్,గ్రామ నాయకుడు కిషన్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.గ్రామంలోని మహిళలు, యువకులు, పెద్దమనుషులు అధిక సంఖ్యలో పాల్గొని కేక్ కటింగ్ చేసి మంత్రి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ ప్రజలు ఈ వేడుకను ఉత్సాహంగా జరుపుకుని నాయకుడి దీర్ఘాయుష్షు,ప్రజాసేవ కొనసాగాలని ఆకాంక్షించారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని ద్విచక్ర వాహన దారునికి తీవ్ర గాయాలు





**ఆళ్ళపల్లి. అక్టోబర్ 28. ప్రజాజ్యోతి** ఆర్టీసీ బస్సు ఢీకొని ముగ్గురికి త్రీవ గాయాలైన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే... రాఘవాపురం పంచాయతీ పరిధిలోని సీతానగరం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై మర్కోడు తన కొడుకు కి వైద్యం నిమిత్తం వస్తుండగా ద్విచక్ర వాహనానికి బస్సు వెనుక భాగం తగలడంతో ముగ్గురికి త్రీవ గాయాలయ్యాయి. మర్కోడు తీసుకొచ్చి గాయలైన చోట ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం నిమిత్తం 108లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ప్రతి విద్యార్థికి చదువుతోనే భవిష్యత్తు అనే సందేశం చేరేలా చేయాలి

- జూనియర్ కళాశాలల అభివృద్ధి పనులు వేగ వంతం చేయాలి
- అడ్మిషన్లు,ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రత్యేక చర్యలు అవ సరం
- జిల్లాలో జూనియర్ కళాశాలల అభివృద్ధి పై సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్






**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 28, ప్రజా జ్యోతి** జిల్లాలో జూనియర్ కళాశాలల అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై, కళాశాలల్లో చేరికలు, ఉత్తీర్ణత శాతం, అవసరమైన మౌలిక సదుపాయాలపై జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రిన్సిపాల్‌లు ,ఇంజనీరింగ్ అధికారులతోమంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించగా, తరగతి గదులు, లీకేజీ నివారణ, విద్యుతీకరణ, త్రాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి కళాశాల ప్రిన్సిపాల్ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను పర్యవేక్షించాలన్నారు. విద్యుతీకరణ పనులు అన్ని డిజిటల్ తరగతుల నిర్వహణకు అనుగుణంగా చేయాలని సూచించారు. కళాశాలల్లో అడ్మిషన్లు పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా అశ్వారావుపేట, చర్ల, పినపాక, దుమ్ముగూడెం కళాశాలల్లో చేరికలు తగ్గడానికి గల కారణాలను ప్రిన్సిపాల్‌లను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఉపాధ్యాయుల నాణ్యత, ఉచిత విద్యా వాతావరణం గురించి అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని, ఈ విషయాన్ని గ్రామస్థాయిలో విద్యార్థులు, తల్లిదండ్రులకు తెలియజేసే బాధ్యత అందరి మీద ఉందన్నారు. మహిళా సమాఖ్య సభ్యులు, సీసీ కోఆర్డినేటర్లు, ఏటీఎంలు, మహిళా సంఘాల సభ్యులు ద్వారా "చదువుతోనే భవిష్యత్తు నిర్మాణం సాధ్యమవుతుంది" అనే సందేశాన్ని ప్రతి విద్యార్థికి చేరేలా చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కళాశాలల ప్రిన్సిపాల్‌లు విద్యార్థుల హాజరు, బోధనా ప్రమాణాలు, పరీక్షా ఫలితాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌లు కళాశాలలకు బస్సు సౌకర్యం కల్పిస్తే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని సూచించగా, కలెక్టర్ బస్సు సౌకర్యం కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల ఆధారంగా కళాశాలలకు ర్యాంకులు ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి ప్రిన్సిపాల్ తమ కళాశాలను అన్ని విభాగాల్లో అభివృద్ధి దిశగా నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. జిల్లాలోని ప్రతి కళాశాల ఉత్తీర్ణత శాతాన్ని పరిశీలించి, తక్కువ ఫలితాలు నమోదైన కళాశాలల కారణాలను విశ్లేషించారు. ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. అన్ని జూనియర్ కళాశాలలో 15 రోజుల్లోగా యూడీసీ పోర్టల్, ఎఫ్.ఆర్.ఎస్. రిజిస్ట్రేషన్ ప్రక్రియలను పూర్తి చేయాలని, విద్యార్థుల ఆధార్ సవరణలు, నవీకరణల కోసం కళాశాలలో ఆధార్ క్యాంపులు నిర్వహించాలనీ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్‌లు, ఇంజనీరింగ్ శాఖ సిబ్బంది, విద్యా శాఖ కోఆర్డినేటర్ సతీష్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పాల్వంచ–కిన్నెరసాని రోడ్డుపై నీటి గుంతలు

- ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు, ప్రమాదాల భయం





**పాల్వంచ(రూరల్ ) అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి ):** పాల్వంచ నుండి కిన్నెరసాని దిశగా వెళ్లే కరకవాగు ప్రధాన రహదారి వర్షాల కారణంగా గోతులమయమై ప్రమాదకరంగా మారింది.రోడ్డుపై వర్షపు నీటితో పాటు గత సంవత్సరం నుంచీ లీకేజ్ నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు,పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ ఈ మార్గంలో వందలాది మంది ప్రయాణిస్తుండగా, నీటి గుంతల కారణంగా వాహనాలు జారి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కిన్నెరసాని డ్యామ్ వైపు వెళ్లే పర్యాటకులు కూడా ఈ రోడ్డుపై ప్రయాణిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై ఏర్పడిన గోతులు వర్షపు నీటితో కప్పబడి ఉండటంతో వాహనదారులు స్పష్టంగా గుంతలను గుర్తించలేక ప్రమాదానికి గురయ్యే పరిస్థితి నెలకొంది. స్థానిక ప్రజలు,వాహనదారులు అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని, వర్షాకాలం దృష్ట్యా నీటి లీకేజీని అరికట్టే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## 40కేజిల ఐఈడి బాంబు నిర్వీర్యం



**చర్ల, అక్టోబర్ 28: (ప్రజా జ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ సుక్మా జిల్లాలో భద్రతా దళాలు నక్సలైట్ ల కుట్రను భగ్నం చేశాయి. మంగళవారం ఫూల్‌బాగ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫూల్‌బాగ్డి–బడేశెట్టి రహదారిపై జరిగిన సోదాల సందర్భంగా భద్రతా దళాలు రోడ్డు పక్కన సుమారు 40 కిలోల బరువున్న ఐఇడి బాంబును స్వాధీనం చేసుకుని దానిని అక్కడికక్కడే సురక్షితంగా నిర్వీర్యం చేసారు . అందిన సమాచారం ప్రకారం భద్రతా దళాలకు హాని కలిగించే ఉద్దేశ్యంతో నక్సలైట్లు ఐ ఈ డి ని మార్గంలో అమర్చారు అని తనిఖీ చేస్తున్నప్పుడు అనుమానాస్పదముగ కనిపించగ వెంటనే బాంబు నిర్వీర్య బృందం అప్రమత్తమైంది. ఆ బృందం వెంటనే ఐ ఈ డి ని సురక్షితంగా నిర్వీర్యం చేసారు . సంఘటన స్థలంలో ఎటువంటి ప్రాణనష్టం ఆస్తి నష్టం జరగలేదు.ఈ ఆపరేషన్‌లో జిల్లా పోలీసు దళం 159వ బెటాలియన్ సి ఆర్ పీ ఎఫ్ సంయుక్త బృందం కీలక పాత్ర పోషించింది. నక్సలైట్ల సంబంధాలు ఆ ప్రాంతంలో దాగి ఉన్న ఇతర పేలుడు పదార్థాలను గుర్తించడానికి సంఘటన స్థలం చుట్టూ శోధన ఆపరేషన్ జరుగుతోంది అని అధికారులు తెలియచేసారు .

## ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుక




**ఆళ్ళపల్లి. అక్టోబర్28. ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ నరసయ్య, కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులు కార్యకర్తలు కేక్ మిఠాయిలు తినిపించుకొని శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగస్థులకు పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అత్యంత ప్రజాదరణ కలిగిన వ్యక్తిని చిన్న నుండి పెద్ద వయసు కలిగి వ్యక్తులు కూడా ఆప్యాయంగా అన్నా అని పిలిపించుకునే మంచి మనసున్న మంత్రివర్యులు శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, సీనియర్ నాయకులు అతహర్, మండల నాయకులు నరేడ్ల వెంకన్న, శ్రీనివాసరావు,పాయం సత్యనారాయణ,గొగ్గెల కాంతు,కరకపల్లి సుధాకర్, బుర్ర వెంకన్న, సుతారి కృష్ణ, శ్రీను, బూరుగడ్డ నాగేష్,కృష్ణ, వగలబోయిన సతీష్ గౌడ్,గోగుల సతీష్,యూత్ అధ్యక్షులు వాసం శ్రీనాథ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు నులకతాటి శ్రీను, యువజన నాయకులు భరత్, సాయి, రాము, ప్రశాంత్, చంద్రబాబు,సంపత్,నాని తదితరులు పాల్గొన్నారు.

## మీ సురక్షిత ప్రయాణం కొరకు ఆర్టీసీ: డిఎం

- ప్రమాదాలపై అగ్నిమాపక సిబ్బంది అవగాహన





**కొత్తగూడెం, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):** కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండ్ నందు బస్సులోని ప్రయాణికులకు కొత్తగూడెం డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో గ్రీటింగ్స్ తెలిపారు. మీ సురక్షిత ప్రయాణం కొరకు తెలంగాణ ఆర్టీసీ ఎన్నో చర్యలు తీసుకుంటుందని, ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్స్ లకు సంస్థ భద్రతా అంశాలపై ఎప్పటికప్పుడు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మెయింటెనెన్స్ విభాగం బస్సు భద్రతకు సంబంధించిన నిర్వహణ యొక్క అన్ని భద్రత అంశాలను పూర్తిగా తనిఖీ చేశారు. అత్యవసర పరిస్థితులలో ప్రయాణికుల భద్రతకై అగ్నిమాపక పరికరాలను డ్రైవర్ క్యాబిన్ వద్ద మరియు అత్యవసర ద్వారం వద్ద అమర్చడం జరిగింది అని, మిమ్ములను క్షేమంగా మీ గమ్యస్థానానికి చేర్చడం మా భాద్యత అని తెలిపారు. సురక్షిత ప్రయాణానికి ఎల్లప్పుడూ ఆర్టిసి బస్సులోనే ప్రయాణించలని, ప్రతి బస్సులో డ్రైవరు, కండక్టర్స్, ప్యాసింజర్లకు గ్రీటింగ్స్ తెలిపారు. ప్రమాదవశాత్తు సంభవించిన మంటలను ఆర్పడం అంశాలపై ఫైర్ స్టేషన్ ఆఫీసర్ పుల్లయ్య వారి టీం బస్టాండ్, గ్యారేజ్ ప్రాంతంలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ గ్యారేజ్ సిబ్బంది ,సూపర్వైజర్స్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి తండ్రి మృతదేహానికి నివాళులు



**ఇల్లందు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:** రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మంగళవారం మృతి చెందగా రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రతో కలిసి మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ లు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హరీష్‌రావును పరామర్శించారు.

## తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా ప్రభుత్వం కోనుగోలు చేయాలి

- అఖిల భారత రైతు కూలీ సంఘం



**టేకులపల్లి, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి :** రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు హర్జ్య డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు కూలీ సంఘం మండల అధ్యక్షులు గుగులోత్ రాంచందర్ ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ,సీనియర్ అసిస్టెంట్ కు అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు భూక్య హర్జ్య మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటను తక్కువ ధరలకే కోనుగోలు చేసి నిలువ దోపిడీ కి పాల్పడుతున్నారని. మార్కెటు సంక్షోభాలను సృష్టిస్తున్నారు. వ్యవసాయ పెట్టుబడిని, రైతుల రెక్కల కష్టాన్ని లెక్క కట్టి మొక్కజోన్నలకు రూ. 2928 పత్తి కి రూ. 10075, వరి కి 2389 లు మద్దతు ధర ను ప్రభుత్వం నిర్ణయించాలి అని వారు డిమాండ్ చేశారు. కాని మన పాలకులు కార్పొరేట్ కంపెనీల షరతులకు లోబడి తక్కువ మద్దతు ధర నిర్ణయించడం ద్వారా పేద రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు అన్నారు. మండలంలో ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ కు సంబంధం లేకుండా ఏర్పాటు చేస్తున్నా పత్తి చిల్లర కౌంటర్లను వెంటనే ఎత్తి వేయాలని, అనుమతి లేకుండా చిల్లర కౌంటర్లు ఏర్పాటు చేసిన వారి పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రైవేట్ వ్యాపారుల దోపిడీ ని అరికట్టాలని. వీరి నుండి రైతులకు జరుగుతున్న నష్టాన్ని లెక్క కట్టి ప్రభుత్వమే చెల్లించాలని. అదే విధం అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని . తడిసిన ధాన్యం ను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమెక్రసి టేకులపల్లి మండల కార్యదర్శి కల్తీ. వెంకటేశ్వర్లు, ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, అఖిల భారత రైతు కూలీ సంఘం మండల నాయకులు భూక్య. నర్సింగ్, వెంకట్రాం, రాంచందర్, రాం కొట్టి, కిర్య, మంగీలాల్, భీక్య, స్వామి, సామ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఇంటర్ విద్యార్థినికి రూ.35 వేల ఆర్థిక సాయం



**భద్రాచలం, అక్టోబరు 28, ప్రజాజ్యోతి :** భద్రాచలంకు చెందిన గుండుపూడి చార్మి అనే నిరుపేద విద్యార్థినికి ఇంటర్ విద్యాభ్యాసం కోసం పట్టణం కు చెందిన ఎస్ఎల్బీటీ పెయింట్స్ నిర్వాహకులు వేణురాజ్, భూమ తేజలు రూ.35 వేలను ప్రముఖ వైద్యులు అక్కినేని లోకేష్ చేతులమీదుగా ఆర్థిక సహాయం అందించారు. చార్మి ఇంటర్ మొదటి సంవత్సరంలో 415 మార్కులు సాధించింది. కొప్పుల మురళీ పాల్గొన్నారు.

# రైతుల గుండెల్లో మెంత తుఫాన్ గుబులు

- మూడు ప్రధాన పంటలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం
- అప్రమత్తత ముందు చూపే శ్రీరామరక్ష

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 28, ప్రజా జ్యోతి**

"సీత కష్టాలు సీతవి _ పీత కష్టాలు పీతవి అన్నట్లు ఈ దేశంలో ఎవరి కష్టాలు వారికి ఉండొచ్చు కానీ, దేశానికి అన్నం పెట్టే రైతుల కష్టాలు మాత్రం వర్ణాతీతం, అన్నదాతల కష్టాలు ఏటికి ఏడు రెట్టింపు అవుతున్నాయే తప్ప, వారి బాధలు మాత్రం తీరడం లేదు, , అధికారుల నిర్లక్ష్యానికి మూల్యం చెల్లించేది వారే, దళారుల దాకా కు బలి అయ్యేది వారే, ప్రకృతి పగబట్టిన నష్టపోయేది వారే, తాజాగా రైతుల గుండెల్లో మెంత తుఫాన్ రైతుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది, రానున్న రెండో రోజుల్లో తుఫాన్ ప్రభా వం జిల్లాపై తీవ్రంగా ఉంటుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు, ఇప్పటికే ఈ తుఫాన్ ప్రభావంతో జిల్లాలో అనేక ప్రాంతాల్లో మోస్తారు వర్షాలు పడుతున్నాయి, మంగళ, బుధవారాల్లో తుఫాన్ తీవ్రత పెరిగితే జిల్లాలో మూడు ప్రధాన పంటలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది, జిల్లాలో వరి 1:75', 000 ఎకరాల్లో, పత్తి 2, 22 వేల ఎకరాల్లో, మొక్కజొన్న 97 వేల ఎకరాల్లో సాగు అయింది, మినము, కంది ,వేరుశెనగ తదితర పంటలు మరో 10 వేల ఎకరాలలో సాగవుతున్నాయి, ఇప్పటికే ఈ ఏడాది అధిక వర్షపాతం నేపథ్యంలో పత్తి పంట దిగుబడి తగ్గిందని రైతులు ఆవేదన చెందుతున్నారు, వరి పంట విషయానికి వస్తే జిల్లాలో ముందు నాట్లు వేసిన ప్రాంతాలలో కోతలు ప్రారంభిస్తున్నారు, మిగతా ప్రాంతా ల్లో మరో 15 _ 20 రోజుల్లో కోతలకు ఉపక్రమించాలని రైతులు యోచిస్తున్నారు, ఇలాంటి పరిస్థితులలో తుఫాన్ వస్తే నష్టం తప్పదని అన్నదాత ఆవేదన చెందుతున్నారు, వర్షాలకు తోడు గాలి ఎక్కువగా వస్తే మొక్కజొన్న పూర్తిగా పడిపోయే అవకాశం ఉంది, ఈ నేపథ్యంలో రైతులు ఎక్కువగా ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని, అప్రమత్తంగా ఉండి తుఫాన్ తగ్గిన వెంటనే తక్షణ చర్యలు చేపడితే కొంతమేరకైనా నష్టాన్ని నివారించుకోవచ్చు అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## హిమాచల్ ప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కప్ కు సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుని ఎంపిక



**భద్రాచలం టౌన్, అక్టోబర్ 28(ప్రజాజ్యోతి ):** హిమాచల్ ప్రదేశ్ లో నవంబర్ 2 నుంచి 6 వరకు జరిగే పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కప్ పోటీలకు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివి శంకర్రావు ఎంపికైనట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి తెలిపారు. ఎంపికైన క్రీడాకారున్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి మంగళవారం అభినందించారు. ఆయన మాట్లాడుతూ 73 సంవత్సరాల వయసులో కేరళలో జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో నాలుగు బంగారు పతకాలు సాధించి హిమాచల్ ప్రదేశ్ లో జరిగే ఫెడరేషన్ కప్ కు ఎంపిక కావడం చాలా హర్షణీయమని తెలిపి సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి, మరో ఇంటెన్సివ్ ట్రైనర్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ ల శిక్షణ వల్లనే ఈ విజయం సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు, భోగాల శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ , జీవీ రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ , గుగులోతు శోభన్ నాయక్, భోగాల వీరారెడ్డి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొంగిలేటి జన్మదిన వేడుకలు



**టేకులపల్లి, అక్టోబర్28, ప్రజాజ్యోతి:** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా మంగళవారం టేకులపల్లిమండలం కాంగ్రెస్ పార్టీ క్యాంపు ఆఫీస్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్య దేవా నాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కాంగ్రెస్ శ్రేణులు ఒకరు తినిపించుకున్నారు. పేద ప్రజల ఆశాజ్యోతి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడంతో, కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సుఖ సంతోషాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి లాంటి నాయకులు మన తెలంగాణ రాష్ట్రంలో ఉండడం వల్ల పేద ప్రజలకు వారి భూములను పేదవారు స్వేచ్ఛగా వ్యవసాయం చేసుకుంటున్నారని వారన్నారు. అన్నా అంటే నేనున్నాని ముందు కొచ్చేటటువంటి ఏకైక నాయకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ ,మండల నాయకులు ఈది గణేష్, పోశాలు, రెడ్యానాయక్, మధురెడ్డి, వీరభద్రం, నర్సింగ్ లక్ష్మయ్య, గంగారపు కోటేశ్వరావు, మూడ్ సంజయ్, శివ, రాందాస్, నర్సయ్య, భద్రు, బోడ సరిత, బొడ్డు అశోక్, కుమార్, పూల్ సింగ్, నవీన్, బానోత్ రవి, సుభాష్ చంద్ర బోస్, నాని, సర్దార్, చెన్నయ్య, అబ్బయ్య, తులసిరాం, శ్రీనివాస్, ఖానా, సేవ్యా, సుధీప్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో స్ట్రక్చర్ కమిటీ సమావేశం"



**కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 28 – ప్రజాజ్యోతి:** సింగరేణిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం సభ్యులతో స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు వేరు వేరు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కొత్తగూడెం ఏరియా ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం యొక్క స్ట్రక్చర్ కమిటీ సభ్యులు అందజేసిన డిమాండ్లను జిఎం కమిటీ సమావేశంలో హాజరైనటువంటి సంబంధిత అధికారులతో చర్చించి వారి డిమాండ్ల యొక్క అమలుకు సాధ్య సాధ్యలను పరిశీలించి ఏరియా పరిధిలో పరిష్కరించదగిన డిమాండ్లను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎంతో పాటు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ తో ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ కమిటీ కొత్తగూడెం ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య, ఉమాయిన్, సత్తుపల్లి ఏరియా ప్రతినిధి సముద్రాల సుధాకర్, పాల్గొన్నారు ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి స్ట్రక్చర్ కమిటీ నందు వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, స్ట్రక్చర్ కమిటీ మెంబర్స్ , జి. సీత రామరాజు, టి. నాగార్జున పాల్గొన్నారు. యాజమాన్య ప్రతినిధులుగా ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఎజిఎం (సివిల్ ) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం(పర్సనల్ ) జి.వి. మోహన్ రావు, పద్మావతి ఖని ఏజెంట్ రామ్ భరోస్ మహాతో, డిజిఎం (ఈ & ఎం ) ఏరియా వర్క్ షాప్ జె. క్రిస్టఫర్, ఇంచార్జ్ ఆర్.సి. హెచ్.పి అజ్మీరా. శ్రీనివాస్, మెడికల్ సూపర్డెంట్ ఎం.పరశురాములు, రాధా నాగభూషణం, ఇతర పర్సనల్ డిపార్ట్మెంట్ ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదం నివారించడానికి మెలుకులో నేర్పిన భద్రాచలం డీఎఫ్వో




**భద్రాలచం, అక్టోబరు 28, ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని రాధా హాస్పటల్ లో మంగళవారం భద్రాచలం డివిజన్ ఫైర్ ఆఫీసర్ డి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలు నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో వాటి గురించి హాస్పిటల్స్ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సమయంలో ప్రమాదం జరిగినప్పుడు ఫైర్ సిలిండర్ ను ఎలా వినియోగించాలి తర్వాత పేషెంట్లను బిల్డింగ్ లోపల నుండి బయటికి సురక్షితంగా ఎలా తీసుకురావాలి, అగ్ని ప్రమాదం ఎలా నివారించాలో వివరించి ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సీఈవో డాక్టర్ కే అలీనా శాంతి గారు ఎండి ఎస్ రాజేష్ గారు, కే అబ్రహం గారు మరియు డాక్టర్ ఎం సాయి మోహన్ యాదవ్ ఇంకా సిబ్బంది కూడా పాల్గొనడం జరిగింది.

## నవంబర్ ఒకటి ధర్నాని జయప్రదం చేయండి

- బిఎస్పీ చర్ల మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్



**చర్ల, అక్టోబర్ 28: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్ మాట్లాడుతూ ఎవరి జనాబా ఎంతో వారి వాటా అంతా అనే నినాదం తో పుట్టిన ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నవంబర్ ఒకటో తారీకు బహుజన సమాజ్ పార్టీ చేపట్టనున్న (విశాల ధర్నా ప్రదర్శన) కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగిందని అయన తెలిపారు. ప్రస్తుతం వున్నా 27శాతం బి సి రిజర్వేషన్ సాధించడంలో బహుజన్ సమాజ్ పార్టీ కీలకపాత్ర పోషించిందని నేటి 42 శాతం బి సి రిజర్వేషన్ పోరాటానికి బహుజన్ సమాజ్ పార్టీ కట్టుబడి వున్నదని అయన తెలిపారు.హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద నవంబర్ 1వ తారీఖున బి ఎస్ పీ పార్టీ చేపట్టనున్న ధర్నా కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తునపాల్గొని జయప్రదం చెయ్యాలని అయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కోశాధికారి బాషా, ఈ సీ మేంబర్ గుర్రాల విజయ్, పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి పవన్ కుమార్,ఉప్పరిగూడెం ఎంపీటీసీ అభ్యర్థి సోయం స్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బంపేట గ్రామసభలో పీసా చట్టం ఉల్లంఘన

- జిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ



**చర్ల, అక్టోబర్ 28: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం రాజయ్య నగర్ లో వరప్రసాద్ అధ్యక్షన గోండ్వానా సంక్షేమ పరిషత్ అత్యవసర సమావేశం జరిగింది . ఈ సమావేశం లో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ ప మాట్లాడుతూ సుబ్బంపేట గ్రామ పంచాయతీ బిఎస్ రామయ్య నగర్ కు సంబంధించిన కొమరం భీమ్ ఆదివాసి మహిళ ఇసుక క్వారీ కి మంగళవారం నాడు సుబ్బంపేట పంచాయతీ ఆవరణలో జరిగిన గ్రామసభలో పిసా సభ కమిటీ మహాజనసభ లేక పీసా గ్రామ సభ అన్నది అధికారులు స్పష్టం చేయాలని అన్నారు .అసలు పంచాయతీ నోటీసు బోర్డులో గ్రామ సభకు సంబంధించిన పిసా గ్రామ ఏర్పాటు కు సంబంధించిన ప్రొసీడింగ్ ఆర్డర్ ను పంచాయతీ నోటీస్ బోర్డ్ లో అంటించకుండానే నిర్వహించారని ఆరోపించారు .గతంలో అనేక ఆరోపణలు ప్రస్తుత కమిటీపై ఫిర్యాదులు ఉన్నాయని డిసిఓకి కమిటీ సభ్యులు పిర్యాదు చేసారు అని అన్నారు . వేరే మండలాల నుంచి వచ్చిన వ్యక్తులను పిసా గ్రామసభలో పాల్గొని చేతులు ఎత్తి మద్దతు తెలియజేసిన సంఘటనలు జరిగాయని ఇది పూర్తిగా పీసా చట్టం ఉల్లంగనే అని దీనిపై ఐటిడిఏ పీవో పిసా స్పెషల్ ఆఫీసర్ జరిగిన గ్రామసభ మీద విచారణ చేసి వాస్తవాలు వెలికి తీయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ గా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పూణెం వరప్రసాద్, ఎలకం అది నారాయణ, గొంది లీలా ప్రసాద్, కణితి భాను ప్రకాష్, ఇర్ప అంజి, రేగా ఆంధ్ర అయ్య, సపక ఎర్రయ్య, పోడియం బయమ్మ, రేగ తులసమ్మ పొడియం జ్యోతి కోర్స అనిల్ పూనెం జమ్ములు రేగ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం





**పాల్వంచ, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని ప్రభుత్వ డిగ్రీ (అటానమస్) కళాశాలలో రెడ్ క్రాస్,లయన్స్ క్లబ్,ఎన్ఎస్ఎస్ మరియు ఎన్సీసీ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి. పద్మ అధ్యక్షత వహించారు.ఆమె మాట్లాడుతూ, "రక్తదానం మానవతా విలువలను ప్రతిబింబించే అత్యున్నత సేవ. యువత ఈ సేవా కార్యక్రమాల్లో ముందుండాలి" అని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎల్. కాంతారావు మాట్లాడుతూ, "ఒక్కరి రక్తదానం నలుగురి ప్రాణాలను కాపాడుతుంది. జిల్లాలో ఇప్పటివరకు అనేక రక్తదాన శిబిరాలు నిర్వహించి వంద లాది మంది తలసేమియా రోగులకు ప్రాణదానం చేశాం. విద్యార్థులు ఈ సేవలో చురుకుగా పాల్గొనాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వేముల కామేశ్వరరావు,డాక్టర్ ఎన్.శ్రీదేవి, ఎన్సీసీ కోఆర్డినేటర్ ధర్మారావు పాల్గొన్నారు.కళాశాల అధ్యాపకులు పారెల్లి శ్రీనివాస్, ధర్మారావు,ఈ. శ్రీనివాస్,పవన్, భూక్య శ్రీనివాస్ రక్తదానం చేశారు. వీరి స్ఫూర్తితో విద్యార్థులు సుమారు 30 మంది రక్తదానం చేయడం జరిగింది. రక్తదానం చేసిన వారికి రెడ్ క్రాస్ సొసైటీ తరపున సర్టిఫికెట్లు మరియు మెమెంటోలు అందజేశారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జె.మాధవి, టి.అరుణ కుమారి,డి. రమేష్, శెట్టి స్వరూపారాణి,పొట్లపు శ్రీనివాసరావు, కోటగిరి రాంబాబు, దీపిక, విమల, కరిమ హారిక, రమేష్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు బ్యాగుల పంపిణీ



**భద్రాచలం, అక్టోబరు 28,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థినులకు యూత్ఫర్ సేవ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో 50 బ్యాగులను గత సంవత్సరం వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపిక చేసిన వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు తోటమల్ల రమ మాట్లాడుతూ గత మూడేళ్లుగా పాఠశాలలో వివిధ రకాల సేవా కార్యక్రమాలను యూత్ఫర్ సేవ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని, విద్యార్థులకు వారి సహకారం మరువరానిదని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని వారు కూడా భవిష్యత్తులో సేవ కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు చంద్రశేఖర్, వందన, నరేష్, పద్మ పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రెడ్ అలర్ట్ జారీ

- గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- మొంథా తుఫాను ప్రభావంతో రెండు రోజుల పాటు భారీ వర్షాలు
- భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట వెల్లడి



**భద్రాచలం, అక్టోబరు 28,ప్రజాజ్యోతి :** రాష్ట్రంలో తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఈనెల 28 నుండి 30 వరకు భద్రాచలం డివిజన్ గిరిజన ప్రజలు మరియు గోదావరి ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరి నదీ పరివాహక ప్రాంత ప్రజానీకం మరింత అప్రమత్తంగా ఉండాలనీ, భారత వాతావరణ శాఖ సూచించే సలహాలు, హెచ్చరికలను పాటించాలనీ అన్నారు. సాధ్యమైనంత వరకూ బయటకు వెళ్లకుండా ఉండటమే మేలని, ముఖ్యంగా కోస్తా ఆంధ్ర ప్రదేశ్ వైపు అనవసరమైన దూర ప్రయాణాలను నివారించుకుంటే మంచిదని, భారీ వర్షపాతం సమయంలో వరద ప్రవాహాన్ని దాటేందుకు ప్రయత్నించరాదని, వర్షం వస్తున్నప్పుడు చెట్ల కింద ఉండరాదనీ, వర్షంలో తడవడం, చిన్నపిల్లలు వర్షంలో ఆడకుండా చూసుకోవాలనీ, విద్యుత్ స్తంభాలు, నియంత్రికలు, వైర్లు, మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలనీ, శిథిలావస్థలో ఉన్న, పాడు పడిపోయిన ఇళ్లలలో నివసించకూడదని. మురుగునీటి కాల్వలు, కల్వర్టులకు దూరంగా ఉండాలనీ, వరద నీటిలో నడవకూడదని, వరద ప్రవహించే వాగులు, వంకలు, కాలువలు దాటే ప్రయత్నం చేయకూడదనీ, ప్రజలందరూ సురక్షితంగా ఉండి స్థానిక అధికారులకు సహకరించాలని ఆయన అన్నారు

## పుల్లాయిగూడెంలో ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు .



**పాల్వంచ (రూరల్ )అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి ):** పాల్వంచ మండలంలోని పుల్లాయిగూడెం గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శెట్టిపల్లి తిరుపతయ్య, బండి నాగయ్య,గొంది లక్ష్మణ్ రావు, శెట్టిపల్లి లక్ష్మయ్య,నవీన్ కుమార్, కొండ్రు రామకృష్ణ,శివ,నీరుడు లెనిన్ తదితరులు పాల్గొని కేక్ కటింగ్ చేసి మంత్రి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని పేదలకు మిఠాయిలు పంపిణీ చేయడంతో పాటు,పార్టీ కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి పాల్వంచ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండి నాగరాజు ఆధ్వర్యం వహించారు

## 108, 102 వాహనాలను తనిఖీ చేసిన క్వాలిటీ డిపార్టుమెంటు అధికారి



**భద్రాచలం, అక్టోబరు 28,ప్రజాజ్యోతి :** భద్రాచలంలో 108 అంబులెన్సును జీవీకే కంపెనీ క్వాలిటీ డిపార్టుమెంటు ఆడిటర్ వెంకటేశ్వర్లు మంగళవారం తనిఖీ నిర్వహించారు. అంబులెన్సులు, వాటిలోని పరికరాలు, స్థితిగతులను, వాటి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా భద్రాచలం, బూర్గంపాడు, అశ్వాపురం, మణుగూరు, జానంపేట, దుమ్ముగూడెం, చర్ల 108 వాహనాలు, 102 అమ్మ ఒడి వాహనాల స్థితిగతులను వాటిలో ఉండే పరికరాలు, పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అందులో పని చేసే ఉద్యోగుల పనితీరును పరిశీలించారు. – ఎప్పటకప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరు సేవా భావంతో మెలగాలని కోరారు..

## భద్రాచలంలో సేవా కార్యక్రమాలతో మంత్రి జన్మదినోత్సవం



**భద్రాచలం, అక్టోబర్ 28,ప్రజాజ్యోతి :** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డి జన్మ దినోత్సవాన్ని భద్రాచలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరం, అన్న దానం,బైక్ ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించారు . టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రత్నం రమాకాంత్ ఆధ్వర్యంలో మండల నాయకులు, కార్య కర్తలు, యువత పాల్గొని ఎమ్మెల్యే చేతుల మీదుగా కేక్ కటింగ్ చేశారు. ఎండి జిందా, ఎండి నవాబ్ సమన్వయంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే డా. వెంకట్రావు జెండా ఊపి ర్యాలీకి ప్రారంభించారు. యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. గిరిజన అభ్యుదయ హాల్లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి, యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఎండి నవాబ్ మొదటి రక్తదానం చేస్తూ శిబిరానికి శ్రీకారం చుట్టారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రోగులు, వారి బంధువులకు ఎమ్మెల్యే స్వయంగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొని మంత్రి జన్మదినోత్సవాన్ని ప్రజాసేవా కార్యక్రమాల ద్వారా ఘనంగా నిర్వహించారు

## అన్ని వర్గాల పక్షపాతి పొంగులేటి

- ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు



**ఇల్లెందు, అక్టోబర్ 28, ప్రజాజ్యోతి:** అన్ని వర్గాల పక్షపాతి పెన్నిధి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దంపతులు కేక్ కట్ చేసి మంత్రికి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ మంత్రిగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి పేదవాడికి అందేలా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తున్నాడని తెలిపారు. గతంలో యంపీగా, ఎలాంటి పద వులు లేకుండా ప్రజల పక్షాన ప్రస్తుత మంత్రి పొంగులేటి నిలిచారన్నారు. గృహ నిర్మాణ శాఖ మంత్రిగా గతంలో ఎన్నడూ లేనివిధంగా పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను, భూభారతి ద్వారా రైతుల భూ సమస్యలను సత్వ రమే పరిష్కరించే విధంగా తనదైన శైలిలో ముందుకు వెళ్తున్నారని పేర్కొ న్నారు. మంత్రిగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనతి కాలంలోని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందాలని భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పద వులు అధిరోహించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయిలో అన్ని వర్గాల ప్రజల. కోసం మంత్రిగా పొంగులేటి నిరంతరం కృషి చేయడం జరుగుతుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి కోరం లక్ష్మి , మాజీ మున్సిపల్ చైర్మన్ లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యదళ్లపల్లి అన సూయ, మాజీ వైస్ చైర్మన్ జానీ, పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస్, గందె సదానందం, మాజీ ప్రజా ప్రతినిధులు సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు పాన్ షాప్ లు, బడ్డీ దుకాణాలలో తనిఖీలు





**టేకులపల్లి, అక్టోబర్28, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదే శాల మేరకు టేకులపల్లి మండల కేంద్రంలోని పలు పాన్ షాప్ లు, బడ్డీ దుకాణాలలో ఎస్సై ఆలకుంట రాజేం దర్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిం చారు. మంగళవారం పలు దుకాణా లలో నిషేధిత పొగాకు ఉత్పత్తులను, గంజాయిని పాన్ చాక్లెట్లు ప్యాకెట్ల రూపంలో అమ్మే అవకాశం ఉన్నందు వలన ముందస్తు జాగ్రత్తగా పాన్ షాపు లను, పలు హోల్సేల్ కిరాణాలను, దుకాణాలను తనిఖీ చేసిన టేకులపల్లి ఎస్సై ఆలకుంట రాజేందర్, సమ క్షంలో మంగళవారం తనిఖీలు నిర్వ హించారు.ఎస్ ఐ మాట్లాడుతూ షాప్



లలో గుట్కా,తంబాకు,కైని ఉత్పత్తు లను వినియోగించ కూడదని వారు హెచ్చరించారు. బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఆయన తెలి పారు. గుట్కా, తంబాకు అలవాటైన మనిషి తప్పక క్యాన్సర్ బారిన పడతా డని, కుటుంబం తీవ్ర ఇబ్బందులకు గురవుతుందని ఆయన పేర్కొన్నారు. ఎంజాయ్మెంట్ కోసం యువత పక్క దారి పడుతూ ఉద్యోగ అవకాశాలకు దూరమవుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు.గంజాయి, గుట్కా,తం బాకు, పాన్ మసాలా అలాంటివన్నీ మనిషి జీవితాన్ని అంధకారంలో నెట్టివేస్తుంది. ఇది తెలుసుకుంటే మీ కుటుంబంతో హాయిగా ఉండొచ్చని వారు తెలిపారు.దుకాణాల ఎదుట,రో డ్లపై వాహనాలను విచ్చలవిడిగా నిలిపి ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని టేకులపల్లి ఎస్ఐ అలకుంట రాజేందర్ అన్నారు. కొన్ని నిర్మాణ ప్రదేశాలు సమ్మక్క గద్దెల వద్ద, సంత ప్రాంగణం, బేతంపూడి బీటీ రోడ్డు, మరి కొన్ని ప్రదే శాలలో తనిఖీలు ముమ్మరంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పునుకులలో మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

- పిల్లలకు భోజన విందు,కేక్ కటింగ్‌తో సంబరాలు.




**పాల్వంచ(రూరల్ ) అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి ):** పాల్వంచ మండలం పునుకుల గ్రామ పంచాయతీ ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచా రశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పొంగులేటి అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఆవుల మధు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన తనయుడు ఆవుల రంగయ్య రఘువరన్



తాను దాచుకున్న డబ్బులతో మంత్రి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తన పాఠశాలలో చదువుతున్న సుమారు 150 మంది విద్యార్థులకు భోజన విందు ఏర్పాటు చేశారు.విద్యార్థుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి మంత్రి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాల్వంచ టౌన్ అధ్యక్షులు నూకల రంగారావు, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్య దర్శి దేవీలాల్ నాయక్, నాయకులు ఆవుల మధు, విజయ్, పిట్టల రామారావు, ఇజ్జగాని రవిగౌడ్, చిర్ల వెంకటరెడ్డి, బాలాజీ, చింతలపూడి వెంకటరెడ్డి, బడ్డి కిషోర్, జోషి, బండి నాగరాజు తదితరులు పిల్లలకు భోజనాలు వడ్డించి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు, స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల వినియోగం యువతను నాశనం చేస్తుంది



**భద్రాచలం, అక్టోబరు 28,ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడె న్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థినులకు మంగళవారం మాదక ద్రవ్యాల విని యోగం, వాటి వలన కలిగే దుష్ఫలితాలు గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఏ. పద్మావతి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల –వినియోగం సమాజాన్ని, ముఖ్యంగా యువతను నాశనం చేస్తోందని, అందరి భాగస్వామ్యంతోనే మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించగలమని, ప్రతి ఒక్కరు చైతన్యవంతులై, ఈ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే స్త్రీ, శిశు, దివ్యాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ నరేష్ మాదక ద్రవ్యాల వలన కలిగే శారీరక, మానసిక, సామాజిక ప్రభావాలను తెలియచేశారు. డి. హెచ్. ఈ. డబ్ల్యూ. కోఆర్డినేటర్ రూప మాట్లాడుతూ మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగం జరిగితే వెంటనే డయల్ 100, 14446, 1908 నంబర్లకు సమాచారం ఇవ్వాలని, ఎన్ – డి.పి.ఎస్ చట్టం గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాదక ద్రవ్యాల నిర్మూలన గురించి స్లోగన్ రైటింగ్ కాంపిటీషన్స్, డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించి, ప్రతిజ్ఞ నిర్వహించి ప్రథమ మరియు ద్వితీయ స్థానంలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్య క్రమంలో కమ్యూనిటీ ఎడ్యుకేటార్ రవి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.